క్లుప్తంగా

ప్రచార కరపత్రాలు విడుదల

నకిరేకల్ : ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని రూపొందించిన ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో తెలంగాణ ప్రజాఫ్రంట్ నేతలు శనివారం విడుదల చేశారు. తెలంగాణ ప్రజాఫ్రంట్ నేత కావలి యాదయ్య, జిల్లా కన్వీనర్ గోండ్యాల సైదులు నంగురూరి రవి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ఏవీఎం ఈ టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన చిన్నారులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్థానిక మున్సిఫ్ కోర్టు జడ్జి ఎస్‌కె ఆరీఫ్, న్యాయవాదులు పోతుల మల్లయ్య, విజయ్‌కుమార్, విద్యాసంస్థల అధినేత, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి విద్యార్థులు తయారు చేసిన వస్తువులను పరిశీలించి అభినందించారు. ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



సాయిచరణ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మణ్

మునుగోడు: విద్యావేత్త, మునుగోడు నియోజకవర్గ వాసి బచ్చనబోయిన సాయిచరణ్ యాదవ్ శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. నాంపల్లి మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన సాయిచరణ్ ఢిల్లీ విశ్వవిద్యాలయంలో బీఏ పొలిటికల్ సైన్స్ అభ్యసించి లండన్ విశ్వవిద్యాలయంలో జర్నలిజం చదివారు. కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటూ భువనగిరి పార్లమెంట్ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

మర్రిగూడ తహసీల్దార్‌గా బక్క శ్రీనివాసులు



మర్రిగూడ : మండల తహసీల్దార్‌గా బక్క శ్రీనివాసులు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌గా బక్క శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ పనిచేసిన మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే.

ప్రాథమిక స్థాయి నుంచే కరాటే నేర్చుకోవాలి

నల్లగొండ టూటౌన్ : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే కరాటే నేర్చుకోవాలని జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ రాపోలు సుదర్శన్ అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని అన్‌స్టాపబుల్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమిలో బెల్ట్ టెస్టింగ్ సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే కరాటే నేర్చుకునేవిధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం వంద మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ నర్సింహాచారి, పవన్, నగేష్, సాగర్, నిఖిల్, వంశీ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలకు పట్టం కట్టాలి

చండూరు : ప్రశ్నించే గొంతుకలకే పట్టం కట్టాలని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, చిట్టిమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

నార్కట్‌పల్లి : మండలంలోని బి వెల్లంల, కొత్తగూడెం గ్రామాల్లో శనివారం సుమారు 65 మంది కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సీఐ మహేష్, ఎస్ఐ సైదాబాబు, సర్పంచ్ యాణాల మాధవి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరుతూ టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం ఆకారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ కందాల సమరంరెడ్డి, గద్దల ముత్తయ్య, అయితగోని వెంకన్న, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

రౌడీ పాలనకు త్వరలో ముగింపు



నల్లగొండ రూరల్ : అన్నెపర్తిలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- డిసెంబర్ 3 నుంచి.. లెక్క మారుతుంది
- మా వాళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- ఎన్నికల ప్రచార సభలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: 'రౌడీలకు ఒక్కటే చెబుతున్నా.. మొన్నటిదాక ఒక లెక్క.. డిసెంబరు 3 నుంచి ఒక లెక్క.. మా వాళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు.. రౌడీ పాలనకు త్వరలో ముగింపు పలుకుతాం' అని నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని ఆర్జాలబావి, చర్లపల్లి, మర్రిగూడ తదితర ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ రోజు కౌన్సిలర్ అశ్విని భాస్కర్‌గౌడ్‌పై రౌడీమూకలు దాడి చేశాయని అన్నారు. మహిళా ప్రజాప్రతినిధిపై పండుగ పూట రౌడీల్లాగా దాడి చేయడం మీరందరూ చూశారు.. నాలుగేళ్లలో నల్ల గొండ అంతా అస్తవ్యస్తంగా మారిపోయింది.. అని అన్నారు. అలాంటి రౌడీలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సేవతో తాను ముందుకుపోతున్నాని, పేదలను ఆదుకుంటున్నానని చెప్పారు. పిల్లలను చదివిస్తున్నా.. నల్లగొండలో ఒక పాపను పైలెట్ కోర్సు చదివిస్తున్నా.. అలా వందలాది మందిని చదివిస్తున్నా. నాకు చేతనైతే సాయం చేయడం తప్ప రౌడీయిజం చేయడం తెలియదు అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. బతుకమ్మ చీరలు అంటూ.. పనికిరాని చీరలు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండకు యూనివర్సిటీ తెచ్చానని, ప్రతి గ్రామంలో సబ్‌స్టేషన్ కట్టించానని వెంకట్‌రెడ్డి చెప్పారు. నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లే ఉన్నాయని, బీఆర్ఎస్ ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. మర్రిగూడ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూములు గుంజుకోవాలని చూస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దాన్ని ఆపిస్తానని ఆయన చెప్పారు.

ఎమ్మెల్యే మళ్లీ ఏడుస్తుండు..

ఎమ్మెల్యే మళ్లీ ఏడుస్తుండని, పోయినసారి ఎన్నికల్లో ఆయన భార్య ఏడ్చిందని, అది నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. ఎమ్మెల్యే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, బర్రెలు కాయడానికి కూడా ఎమ్మెల్యే పనికిరాడని విమర్శించారు. నల్లగొండ ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. తనకు అవకాశాలు వచ్చినా ఎక్కడికీ పోకుండా రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ ప్రజలతోనే ఉండాలని వచ్చానని ఆశీర్వదించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సూర్యాపేట కాంగ్రెస్ నాయకుడు పటేల్ రమేష్‌రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, నాయకులు అశ్వినిభాస్కర్, మంగమ్మ, జెర్రిపోతుల సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి సబిత ప్రచారం

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వెంకట్‌రెడ్డి సతీమణి సబిత నల్ల గొండ పట్టణంలోని 36, 39, 42 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వరరావు, పబ్బు సందీప్ సాయిశ్రీ, నాంపల్లి భాగ్య నరసింహ, కేసాని కవిత, సూరెడ్డి సరస్వతి, దాసరి ప్రీతి ప్రశాంత్, జూలకంటి స్వాతి, ఎగ్గడి సుజాత, బొడ్డుపల్లి జానకమ్మ, జూలకంటి స్వాతి, జ్యోతి, గాదరి రవి, కంచి మధుసూదన్ పాల్గొన్నారు.



నల్లగొండ : మాట్లాడుతున్న కోమటిరెడ్డి

వంద సీట్లతో కాంగ్రెస్‌దే అధికారం

నల్లగొండ రూరల్ : వంద సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలంలోని అన్నెపర్తి, బుద్ధారం, అప్పాజిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో పోరాడి ప్రాణత్యాగం చేసిన విద్యార్థులు, నిరుద్యోగల సమస్య కేసీఆర్‌కు పట్టలేదని, కూతురు ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని అన్నారు. ఉద్యోగం, ఉపాధి లేకపోవడంతో పీజీలు, బీఈడీ చదివినవారు కూలిపనికి, వైన్స్ షాపుల్లో పనిచేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. సీఎం నల్లగొండను దత్తత తీసుకుంటా అని చెప్పి బి వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేయలేదు. చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఏదుళ్ల శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ సైదులుయాదవ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలి

నల్లగొండ టౌన్ : సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జి పబ్బు వీరస్వామి కోరారు. శనివారం నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డులోని పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీపీఐ నాయకులు విశ్వనాథుల లెనిన్‌బాబు, యూసూఫ్, వీరయ్య, ఎం.విజయ్‌రెడ్డి, సుజాత, కౌసల్యానాయక్, తాళ్లగిరయ్య పాల్గొన్నారు.

నా గెలుపు ఖాయం

మునుగోడు ప్రజలు అభివృద్ధి వైపే నిలుస్తారు

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తా
- సమస్యలన్నీ పరిష్కారమయ్యాక హుందాగా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- రాజగోపాల్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



'నేను చేసిన అభివృద్ధి' ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల కళ్ల ముందే ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గంలో నూటికి నూరుశాతం గెలుపు నాదే. ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రధానంగా ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తా'నని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

- చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలో 2014కు ముందు జరిగిన అభివృద్ధి, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్న ప్రజలు నాకు ఓటు వేయాలని ఎప్పుడో నిర్ణయించుకున్నారు. గెలుపుపై నాకు ఎలాంటి అనుమానం లేదు. 2018లో నేను ఓటమి చెందిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. ఈ వ్యత్యాసాన్ని గుర్తించిన ప్రజలు ప్రస్తుతం నా వెంటే నడుస్తున్నారు. 2022 ఉప ఎన్నిక విజయం తర్వాత నియోజకవర్గానికి రూ.570 కోట్ల నిధులు తీసుకువచ్చా. ఇప్పటికే సగం వరకు పనులు పూర్తవ్వగా మిగిలావి వివిధ దశల్లో ఉన్నాయి.

కాంట్రాక్టుల కోసం పార్టీలు మారుతుండు..

తన అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా రంగులు మార్చడంలో ఊసరవెల్లి ఎంతో దిట్ట. అలాంటి ఊసరవెల్లి సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చూసి సిగ్గుపడుతోంది. అప్పుడు రూ.18 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం బీజేపీలో చేరాడు. ఇప్పుడు కర్నాటకలో కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్‌లోకి వచ్చాడు. సొంత ప్రయోజనమే తప్పిస్తే ప్రజల బాగోగులు ఆయనకు పట్టవు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించుతా.. గజ్వేల్, కామారెడ్డిల్లో ఓడిస్తా అంటున్న రాజగోపాల్‌రెడ్డి స్థిరత్వం లేని వ్యక్తి. మునుగోడులో చెల్లని రూపాయి వేరే ప్రాంతాల్లో ఎలా చెల్లుతుంది. ఆయనవన్నీ అహంకారపు మాటలే.

ప్రాజెక్టులు పూర్తి చేస్తా..

ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రధానంగా ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తా. నా విజన్ ప్రకారం రానున్న ఐదేళ్లలో అన్ని మండలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని భావిస్తున్నాను. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు, దూషణలు మంచివికావు. హుందాగా వ్యవహరించాలి. రాజగోపాల్‌రెడ్డి నాపై వ్యక్తిగతంగా దూషణలు చేస్తున్నాడు. సంస్కారం ఉన్న వ్యక్తిగా వాటిని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను. అహంకారంతో విర్రవీగితే ప్రజలు కర్రు కాల్చి వాతపెడుతారు.

మునుగోడు ప్రజలు చైతన్యవంతులు..

చైతన్యవంతులైన మునుగోడు ప్రజలు అభివృద్ధి వైపే నిలుస్తారు. దానికి నిదర్శనమే 2022 ఉప ఎన్నిక ఫలితం. ఈ ఎన్నికల్లోనూ ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదించి నన్ను గెలిపించడం ఖాయం. త్రిముఖ పోరులో ప్రతిపక్షాలు రెండో స్థానం కోసం మాత్రమే పోరాడుతున్నాయి.

అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించండి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న చిరుమర్తి లింగయ్య

- బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి, చిన్న నారాయణపురం, కొండపాకగూడెం, బి వెల్లంల, కొత్తగూడెం, ఔరవాణి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శాపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ కర్నాటి ఉపేందర్ ఆధ్వర్యంలో చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కన్నెబోయిన స్వామి, కూరాకుల కృష్ణ, నోముల విష్ణు, ఉడతల భిక్షం, ఆడపు రవిలతోపాటు మరో 10 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావనిశ్రీధర్, చిరుమర్తి యాదయ్య, రైతు సమితి అధ్యక్షుడు యాణాల అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు కొత్త నర్సింహ, అండాలు నర్సింహ, యానాల మాధవి అశోక్‌రెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, తిరుగుడు నగేష్, నర్సింహాచారి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

శాలిగౌరారం: తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోరుతూ బీజేపీ నాయకులు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, కడియం కళ్యాణ్, తోట వినోద్, బోడ రాజు, మాదగోని కిష్టయ్య, రాచమల్ల శ్రీనివాస్, కోతి యాదయ్య, తుల వెంకటేశ్వర్లు, భూపతి నాగరాజు పాల్గొన్నారు.

పేదల తరఫున పోరాడేది సీపీఎం మాత్రమే

నల్లగొండ టూటౌన్ : పేదల తరఫున పోరాడేది కేవలం సీపీఎం మాత్రమే అని నల్ల గొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో సీపీఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు తనను గెలిపించాలని కోరారు. సయ్యద్ హాషం, సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాలయ నర్సిరెడ్డి, నరసింహ, స రోజ, అరుణ, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో దళితులకు న్యాయం

రామగిరి(నల్లగొండ): బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని దళితులకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు ఆదిమల్ల శంకర్ అన్నారు. శనివారం తిప్పర్తి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కందుల లక్ష్మయ్య, జాకటి ఆనంద్, బాలయ్య, రేఖల ఇసాక్, సుమన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంట్

నల్లగొండ టూటౌన్ : సీఎం కేసీఆర్ రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ మూడు గంటలే ఇస్తారని నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలం మేళ్లదుప్పలపల్లి గ్రామానికి చెందిన ఎరుకల సరిత యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా తిప్పర్తి మండలం మామిళ్లగూడెం మాజీ సర్పంచ్ పెరిక కిషన్, నల్లగొండ పట్టణంలోని అర్బన్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలకు చెందిన మరో 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నల్లగొండ రూరల్ : మరింత అభివృద్ధి చేయడం కోసం మరోసారి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలంలోని కంచనపల్లి, దీపకుంట, చెన్నుగూడెం, కోదండపురం దోనకల్, కొండారం, గుండ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.



కంచనపల్లిలో మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి

చిరుమర్తికి ఓటుతో బుద్ధి చెప్పాలి



ప్రచారం నిర్వహిస్తున్న వేముల వీరేశం

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీలో గెలిచి, పార్టీని, కార్యకర్తలను మోసం చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలంలోని ఏపీ లింగోటం, శాపల్లి, నక్కలపల్లి, బి వెల్లంల, కొత్తగూడెం, ఎనుగులదోరి, గోపలాయపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి అనిల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నాంపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో దండిగ నర్సింహ, వెంకటయ్య, ఇద్దయ్య, చిన్నయ్య, రెవల్లి అంజయ్య, బాలయ్య, లింగస్వామి, రాజు, గౌరీ కేశవులు ఉన్నారు.

'కుంభకోణాల పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి'

నల్లగొండ టూటౌన్ : అవినీతి, కుంభకోణాలకు పాల్పడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం నల్ల గొండ పట్టణంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమన్నారు. పెరిక మునికుమార్, రావెళ్ల కాశమ్మ, ఏరుకొండ హరి, ఆవుల మధు, గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి

మాడుగులపల్లి : బీజేపీతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని నల్లగొండ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మాడుగులపల్లి మండల కేంద్రం, దాచారం, ఇందుగుల, చెరువుపల్లి, కొత్తగూడెం గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణలో ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ, గడ్డం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

నల్లగొండ టూటౌన్ : కంచర్ల భూపాల్‌రెడ్డికి మద్దతుగా నల్లగొండలో ఆదివారం విద్యా సంస్థల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వేదిక ప్రతినిధులు తలకోల పురుషోత్తంరెడ్డి, సామల వెంకటేశ్, గంట్ల అనంతరెడ్డి, జి.వి.రావు, ఎండీ.అజీజ్, ముక్కాంల నర్సింహయాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

సతీమణుల ఇంటింటి ప్రచారం

శాలిగౌరారం: తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌ను గెలిపించాలని కోరుతూ కిశోర్ సతీమణి గాదరి కమల శనివారం మండలంలోని ఇటుకులపహాడ్, వల్లాల గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె వెంట ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, మాజీ జెడ్పీటీసీ అయితగోని సునిత, వైస్ఎంపీపీ అనితారెడ్డి పాల్గొన్నారు.

కూసుకుంట్ల సతీమణి..

చండూరు : బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ, కోడలు స్రవంతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, ఎంపీటీసీలు గీత శ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, బొడిగె వెంకటేశం, అంజ య్య, కిశోర్, శంకర్‌రెడ్డి పురుషోత్తం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ: పట్టణంలోని 41వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత బి.నవీన్‌కుమార్ శనివారం కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ కంచర్ల గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

నాంపల్లి : మండలంలోని ముష్టిపల్లి, రాజ్యాతండా, నర్సింహులగూడెం, నేరళ్లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ 50 మంది కార్యకర్తలు శనివారం రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాల్గూరి విష్ణు, రవినాయక్, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, హనుమంత్, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మేటిచందాపురం పరిధి ఇందూర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ హుస్సేన్ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చెరుకు లింగంగౌడ్, నామాపురం ఎంపీటీసీ సరితనగేష్, హరికృష్ణ, లింగస్వామి, అక్రమ్, లపంగి భిక్షం, మహమ్మద్ అజ్జు, శ్రీను, లపంగి సాయి పాల్గొన్నారు.